PRINTED BY
V. RAMASWAMY SASTRULU & SONS,
AT THE AUDI SARASWATY NILAYA PRESS,
69, Malayaperumall Street, Madras.—1917.

1st Edition—1911.
2nd Edition—1912.
3rd Edition—1914.
4th Edition—1916.
5th Edition—1917.

భూ మి క.

ఈ రామాయణమును రచించినది ఆతుకూరి మొల్ల. ఈమె తండ్రి పేరు కేసనసెట్టి. ఈకవయిత్రి నివాసస్థానము నెల్లూరు మండలములోని గోపవరము అని గ్రంథమువలనఁ దెలియుచున్నది. ఈమె యేకాలమునం దుండెడిదో నిర్ణయించుటకుఁ దగినయాధారము లిప్పటికిని గనుపట్టవు. కాని తన గ్రంథములోని కవిస్తుతిలో శ్రీనాథుని నతనికిఁ బూర్వులను బేర్కొనియుంటచే శ్రీనాథునకుఁ దరువాతిది యనిమాత్రము తేలును. ఈమె కృష్ణదేవరాయలకాలములో నున్నట్లు చెప్పుదురు గాని నిర్ధారణ చేయుటకుమాత్ర మాధార మంతగా లేదు. అట్లైని యీమె పదునాఱవశతాబ్దములోనిది కావచ్చును. ఈమె యేవంశమునం బొడమెనో తెల్పుటకుఁ దగిన యాధారము లేకున్నను గులాల కులసంభూతురా లనిమాత్రము వాడుకలో నున్నది. స్త్రీలలోఁ గవిత్వము చెప్పువా రీమెకు ముం దున్నట్లు తోఁపదు. ఈమె కవిత్వమునందలి గుణదోషములను నేను రూపించి వ్రాయుటకంటె నాభారమును జదువరులకే వదలిన బాగుగ నుండునని తోఁచి యట్లుచేసితిని.

ఈగ్రంథమును బ్రాచీనపుస్తకాధారమున మాతండ్రిగారొకశుద్ధప్రతివ్రాయించియుండియు నేకారణముచేతనో ముద్రింపించి ప్రకటింపరైరి. ఇదివఱకీమొల్లరామాయణ మెన్నోసారులు ముద్రింపఁబడినది. ఇటీవల నొకప్పుడు మాతండ్రిగారు

వ్రాయించియుంచిన వ్రాఁతప్రతితో నచ్చుపడియున్న పుస్తకమును సరిచూడఁగా నెన్నోస్థలములయందుఁ జాల వ్యత్యయములు గన్పట్టుటయే కాక యచ్చటచ్చటఁ గొన్నిపద్యములు గూడ నాయచ్చుపడ్డప్రతిలో లేవు. కాఁబట్టి శుద్ధముగా మా తండ్రిగారు వ్రాయించి యుంచిన ప్రతి యూరక పోనేలయనియు నిందలి విశేషములను జదువరులు దిలకింప వలయు ననియు ప్రకృత మీరామాయణమును మఱి రెండువ్రాఁతప్రతులతోఁ గూడ సంప్రతించి ముద్రించితిని.

చెన్నపురి.
25-[illegible]-[illegible]7.

ఇట్లు,
వావిళ్ల. వేంకటేశ్వరులు.

శ్రీ ర స్తు.

రా మా య ణ ము.

పీ ఠి క.

మహిమాభిరాముఁడు వ
సిష్ఠమహామునిపూజితుండు ను
త్రామవధూకళాభరణ
రక్షకుఁ డాశ్రితపోషకుండు దూ
ర్వామలసన్నిభాంగుఁడు మ
హాగుణశాలి దయాపరుండు శ్రీ
రాముఁడు ప్రోచు భక్తతతి
రంజిలునట్లుగ నెల్లకాలమున్.

ఉ. శ్రీనగమందిరుం డమరసేవితుఁ డర్ధశశాంకమౌళి స
న్మానిమనగపయోజదిననాయకుఁ డబ్జభవామరేశ్వర
ధ్యానలసత్ప్రసన్నుఁ డతిధన్యుఁడు శేషవిభూషణుండు వి
ద్యానిధిమల్లికార్జునుఁడు తానిడుమాకుశుభంబులొప్పుగన్.

ఉ. తెల్లనిపుండరీకముల తేజము మెచ్చనికన్నదోయితో
నల్లనిశక్రనీలరుచి నవ్వెడుచక్కనిదేహకాంతితో

నల్లనఁబిల్లఁగ్రోవి కరమందలిసంజ్ఞల నింపు సింపఁగా
గొల్లతలన్ విరాళితగఁగొల్పెడుకృష్ణుఁడు ప్రోచుఁగావుతన్. 3

ఉ. మించి సమస్తలోకములు మిన్నక తాఁ దననేర్పు మీఱ ని
ర్మించి ప్రగల్భతన్ మెఱసి మేలును గీడును బ్రాణికోట్లు సే
వించ ఘటించు శాస్త్రములు వేదములుం గొనియాడుచుం
డునా, కాంచనగర్భుఁ డిచ్చు నధికంబుగ నాయువు నీప్సితా
ర్థముల్. 4

సీ. చంద్రఖండకలాపుఁ జారువామనరూపుఁ
గలితచంచలకర్ణుఁ గమలవర్ణు
మోదకోజ్జ్వలబాహు మూషకోత్తమవాహు
భద్రేభవదను సద్భక్తసదను
సన్మునిస్తుతిపాత్రు శైలరాడ్దౌహిత్రు
ననుదినామోదు విద్యాప్రసాదుఁ
బరశుపరాభ్యాసుఁ బాశాంకుశోల్లాసు
నురతరఖ్యాతు నాగోపవీతు

తే. లోకవందితగుణవంతు నేకదంతు
నతులహేరంబు సత్కరుణావలంబు
విమలరవికోటితేజు శ్రీవిఘ్నరాజుఁ
బ్రథితవాక్సిద్ధికై యెప్డుఁ బ్రస్తుతింతు. 5

చ. కరిముఖుఁడుంగుమారుఁడువికారపుఁజేఁతలముద్దుసూపుచు
న్గురువులువాఱుచున్నరిగగుట్టలుదాఁటుచుఁ జన్నుదోయితో
శిరములు రాయుచుం గబరిఁజేర్చినచంద్రునిఁ బట్టి తీయఁగాఁ
గరములఁ జాఁప నవ్వెడుజగమ్ములతల్లి శుభంబు లీవుతన్. 6

ఉ. సామజయుగ్మ మింపలరఁ జల్లనినీరు పసిండికుండలన్
వేమఱు వంచివంచి కడువేడుకతో నభిషిక్తఁ జేయఁగాఁ

దామరపువ్వుగద్దియ ముఖంబుననుండెడిలోకమాతె మా
కాముని తల్లి సంపద నఖండముగా నిచ్చు మాకు నెప్పుడున్. 7

ఉ. మేలిమిమించుకొండ నుపమింపఁగఁజాలినయంచ నెక్కి వా
హ్యాళి నటించి వచ్చుచతురాస్యు నెదుర్కొని నవ్వుదేరఁగా
వాలికసోగకన్నుల నివాళి యొనర్చి ముదంబుఁ గూర్చువి
ద్యాలయ వాణిశబ్దముల నర్థములన్ సతతంబు మాకిడున్.

సీ. సురసన్నుతజ్ఞాను సువివేకి వాల్మీకి
నఖిలవేదాగమాఖ్యాసు వ్యాసు
ఘోరాంధకారప్రభారవి భారవి
సత్కాంతిహిమకరశ్లాఘు మాఘు
వివిధకళాన్వితవిఖ్యాతి భవభూతిఁ
బ్రకటకార్యధురీణు భట్టబాణు
మానినీలోకసమ్మదముద్రు శివభద్రుఁ
గవితారసోల్లాసుఁ గాళిదాసు

తే. స్తుతగుణోద్దాము నాచనసోము భీము
నవ్యమంజులవాగ్ధుర్యు నన్నపార్యు
రసికుఁ డైనట్టి శ్రీనాథు రంగనాథుఁ
దిక్కకవిరాజును నుతించి ధీని మించి.

క. తొల్లిటి యిప్పటి సత్కవి
వల్లభులను రసికవినుతవాగ్విభవకళా
మల్లులఁ గవితారచనల
బల్లిదు లైనట్టిఘనుల భక్తిగఁ దలఁతున్.

క. గురులింగజంగమార్చన
పరుఁడును శివభక్తిరతుఁడు బాంధవహితుఁడున్

గురుఁ డాతుకూరి కేసయ
వరపుత్త్రుని మొల్ల యనఁగ వఱలినదానన్. 11
సీ. దేశీయపదములు దెనుఁగులు సాంస్కృతుల్
సంధులు ప్రాజ్ఞులశబ్దవితతి
శయ్యలు రీతులుఁ జాటుప్రబంధంబు
లాయా సమాసంబు లర్థములును
భావార్థములుఁ గావ్యపరిపాకములు రస
భావచమత్కృతుల్ పలుకుసరవి
బహువర్ణములును విభక్తులు ధాతు ల
లంకృతిచ్ఛందోవిలక్షణములుఁ
తే. గావ్యసంపద క్రియలు నిఘంటువులును
గ్రమము లేవియు నెఱుఁగ విఖ్యాతగోప
వరపుశ్రీకంఠమల్లేశువరముచేత
నెఱిఁ గవిత్వంబుఁ జెప్పఁగా నేర్చికొంటి. 12
క. చెప్పుమని రామచంద్రుఁడు
సెప్పించినపలుకుమీఁదఁ జెప్పెద నే నె
ల్లప్పుడు నిహపరసాధన
మిప్పుణ్యచరిత్ర తప్పు లెంచకుఁడు కవుల్. 13
వ. అని మఱియును. 14
చ. వలిపపుసన్నపయ్యెదను వాసిగ గందపుఁబూఁతతోడుతన్
గొలఁదిగఁ గానవచ్చువలిగుబ్బచనుంగవరీవి నొప్పఁగాఁ
దెలుఁ గని చెప్పుచోటఁ గడు తేటలమాటలఁ గ్రొత్తరీతులం
బొలుపు వహింపకున్న మఱి పొందగునే పటహాదిశబ్దముల్.
క. మును సంస్కృతములఁ దేటగఁ
దెనిఁగించెడిచోట నేమి దెలియక యుండన్

దనవిద్య మెఱయఁ గ్రమ్మఱ
ఘన మగుసంస్కృతముఁ జెప్పఁ గా రుచి యగునే. 16

ఆ. తేనె సోఁక నోరు తీయన యగురీతి
తోడ నర్థమెల్లఁ దోఁచకుండ
గూఢశబ్దములను గూర్చినకావ్యమ్ము
మూఁగ చెవిటివారిముచ్చ టగును. 17

క. కందువమాటలు సామెత
లందముగాఁ గూర్చి చెప్ప నది తెలుఁగునకుం
బొం దై రుచి యై వీనులు
విం దై మఱి కానుపించు విబుధులమదికిన్. 18

వ. అని మఱియును. 19

క. ఆది రఘురామచరితము
నాదరముగ విన్నఁ గ్రొత్త యై లక్షణసం
పాద మ్మై పుణ్యస్థితి
వేద మ్మై తోఁచకున్న వెట్టినె చెప్పన్. 20

ఉ. రాజితకీర్తి యైనరఘురామచరిత్రము మున్ గవీశ్వరుల్
తేజ మెలర్పఁ జెప్పి రని తెల్సియుఁ గ్రమ్మఱఁ జెప్ప నేలనన్
భూజనకల్పకం బగుచు భుక్తికి ముక్తికి మూల మైనయా
రాజును దైవ మైనరఘురాము నుతించినఁ దప్పు గల్గునే. 21

క. వారాంగన శ్రీరాముని
పే రిడి రాచిలుకఁ బిలిచి పెంపు వహించెన్
నేరుపు గలచందంబున
నారాముని వినుతి సేయ హర్షము రాదే. 22

క. నేరిచి పొగడినవారిని
నేరక కొనియాడువారి నిజకృప మనుపం

గారణ మగుటకు భక్తియె
కారణ మగుఁ గాని చదువు కారణ మగునే. 23

ఉ. సల్లలితప్రతాపగుణసాగరుఁ డై విలసిల్లి ధాత్రిపై
బల్లిదుఁ డైనరామనరపాలకునిన్ స్తుతిసేయుజిహ్వకున్
జిల్లరరాజలోకమును జేకొని మెచ్చఁగ నిచ్చ పుట్టునే
అల్లము బెల్లముం దినుచు నప్పటికప్పటి కాస సేయునే. 24

వ. అని వితర్కించి ముదంబున నిష్టదేవతాప్రార్థనంబును బురా
తనకవీంద్రస్తుతియునుం జేసి నాచేయం బూనిన మొల్ల
రామాయణమునకుఁ గథావిధానం బెట్టు లనిన. 25

బాలకాండము.

సీ. సరయూనదీతీరసతతసన్మంగళ
ప్రాభవోన్నతమహావైభవమ్ము
కనకగోపురహర్మ్యఘనకవాటోజ్జ్వల
త్ప్రాకారగోపురశ్రీకరమ్ము
గజవాజిరథభటగణికాతపత్రచా
మరకేతుతోరణమండితమ్ము
ధరణీవధూటికాభరణవిభ్రమరేఖ
దరిసించుమాణిక్యదర్పణమ్ము
తే. భానుకులదీపరాజన్యపట్టభద్ర
భాసినవరత్నఖచితసింహాసనమ్ము
నాఁగ నుతికెక్కు మహిమ ననారతమ్ము
ధర్మనిలయమ్ము మహి నయోధ్యాపురమ్ము.
సీ. మదనాగయూథసమగ్రదేశము గాని
కుటిలవర్తనశేషకులము గాదు
ఆహవోర్వీజయహరినివాసము గాని
కీశసముత్కరాంకితము గాదు
సుందరస్యందనమందిరం బగుఁ గాని
సంతతమంజులాశ్రయము గాదు

మోహనగణికాసమూహగేయము గాని
యూధికానికరసంయుతము గాదు

తే. సరస సత్పుణ్యజననివాసమ్ము గాని
కఠిననిర్దయదైత్యసంఘమ్ము గాదు
కాదు కాదని కొనియాడఁ గలిగినట్టి
పురవరాగ్రమ్ము సాకేతపురవరమ్ము.

సీ. భూరివిద్యాప్రౌఢి శారదాపీఠ మై
గణుతింప సత్యలోకమ్మువోలె
మహనీయగుణసర్వమంగళావాసమై
పొగడొందుకైలాసనగమువోలె
లలితసంపచ్ఛాలిలక్ష్మీనివాస మై
యుర వైసవైకుంఠపురమువోలె
విరచితప్రఖ్యాతహరిచందనాఢ్యమై
యారూఢి నమరాలయమ్మువోలె

తే. రాజరాజనివాస మై తేజరిల్లి
నరవరోత్తరదిగ్భాగనగరివోలె
సకలజనములు గొనియాడ జగములందుఁ
బొలుపుమీఱును సాకేతపురవరమ్ము.

క. ఇమ్ముల నప్పురి వప్రము
కొమ్ములపై నుండి పురముకొమ్మలు వేడ్కన్
దమ్ములచుట్టముపదజల
జమ్ములు పూజింతు రొగి నజస్రముఁ బ్రీతిన్.

క. పరువున మురువై యుండును
సురపురమునఁ గల్పతరులు చూపఱ కింపై

పరువున మురువై యుండును
దురగంబు లయోధ్యఁ గలప్రతోళికలందున్.

క. దానగుణమ్మున సురపురి
నేనాఁడును నమరరత్న మెన్నిక కెక్కున్
దానగుణంబున మిక్కిలి
యేనుఁగు లాపురములోన నెన్నిక కెక్కున్.

క. కవిగురుబుధమిత్రాదులు
వివిధార్చనలను సురపురి వెలయుదు రెలమిన్
గవిగురుబుధమిత్రాదులు
వివిధార్చనలం బురమున వెలయుదు రెపుడున్.

క. భోగానురాగసంపద
భోగులు వర్తింతు రందు భూనుతలీలన్
భోగానురాగసంపద
భోగులు వర్తింతు రందు భూనుతలీలన్.

సీ. ప్రకటానురాగసంపన్ను లౌదురు గాని
రమణీయరుక్మకారకులుగారు
శుభపవిత్రోజ్జ్వలసూత్రధారులు గాని
టక్కరిహాస్యనాటకులు గారు
ఉభయసంధాధివిధ్యుక్తకర్ములు గాని
చర్చింపఁగా నిశాచరులు గారు
తలకించి చూడ సద్ద్విజు లౌదురేకాని
తలఁపంగఁ బక్షిజాతములు కారు

తే. బాడబులు గాని యగ్నిరూపములు గారు
పండితులు గాని విజ్ఞులపగిడిఁ గారు

ధీవరులు గాని జాతినిందితులు గారు
పరమపావను లాపురి ధరణీసురులు. ౯

ఉ. రాజులు కాంతియందు రతిరాజులు రూపమునందు వాహినీ
రాజులు దానమందు మృగరాజులు విక్రమకేళియందు గో
రాజులు భోగమందు దినరాజులు సంతతతేజమందు రా
రాజులు మానమందు నగరమ్మున రాజకుమారు లందఱున్.

సీ. తగ దానవిఖ్యాతి ధరఁగుబేరులు గాని
సతతాంగకుష్ఠపీడితులు గారు
నిర్మలసత్యోక్తి ధర్మసూతులు గాని
చర్చింప నసృతభాషకులు గారు
ప్రకటవిభూతిసౌభాగ్యరుద్రులు గాని
వసుధపై రోషమానసులు గారు
కమనీయగాంభీర్యఘనసముద్రులు గాని
యతులితభంగసంగతులు గారు

తే. వర్తకులు గాని పశులు లేవరుసఁ గారు
భోగులే కాని పాము లెప్పుడును గారు
సరసులే కాని కొలఁకులజాడఁ గారు
వన్నె కెక్కినయప్పురి వైశ్యు లెల్ల.

క. పంటల భాగ్యము గలరై
పంటలపైఁ బంట లమర బ్రతుకుదు రెపుడున్
బంటలుఁ బాడియుఁ గలయా
పంటలు మొదలైన కాఁపుఁబ్రజ లానగరిన్.

సీ. కలికిచూపులచేతఁ గరఁగింప నేర్తురు
బ్రహ్మచారుల నైన భ్రాంతి గొలిపి

మృదువచోరచనల వదలింప నేర్తురు
ఘనమునీంద్రుల నైనఁ గచ్ఛడములు
వలపులు పైఁ జల్లి వలపింప నేర్తురు
సన్యాసులను నైనఁ జలముపట్టి
సురతబంధమ్ములఁ జొక్కింప నేర్తురు
వ్రతములు గైకొన్నయతుల నైన
తే. అచల మెక్కింప నేరుతు రౌషధముల
మరులు గొలుపంగ నేర్తురు మంత్రములను
ధనము లంకింప నేర్తురు తక్కు సేసి
వాసి కెక్కినయప్పురివారసతులు. 13
సీ. శారదగాయత్రిఁ శాండిల్యగాలవ
కపిలకౌశికకులఖ్యాతి గలిగి
మదన విష్వక్సేన మాధవ నారద
శుక నైజ సుంతి కాశ్యపులు గలిగి
చంద్రార్క గుహ గిరిసంభవ జయ వృష
కుంభ బాణాదులఁ గొమరు మిగిలి
సుమన ఐరావత సురభి శక్రామృత
పారిజాతముల సొంపారఁ గలిగి
తే. బ్రహ్మనిలయమ్ము వైకుంఠపట్టణమ్ము
నాగకంకణుశైలమ్ము నాకపురము
లలితగతిఁ బోలి యేవేళఁ దులను ధూఁగి
ఘనత నొప్పారు నప్పురివనము లెల్ల. 14
చ. కనకవిలాసకుంభములు గబ్బికుచంబులలీలఁ జిత్రకే
తనములు పైఁటకొంగులవిధంబునఁ గ్రాల గవాక్షములృ్రహిఁ

గనుఁగవయట్లు పొల్పెసఁగఁగా భువిభోగులు మెచ్చ భోగినీ
జనములరీతిఁ జెల్వమరు సౌధనికాయము హాయి కప్పురిన్.

తే. మకరకచ్ఛపశంఖపద్మములు గలిగి
ధనదునగరమ్ముపైఁ గాలు ద్రొవ్వుచుండు
సరసమాధుర్యగాంభీర్యసరణిఁ జేర్చి
గుఱుతు మీఱినయప్పురికొలఁకు లెల్ల.

తే. అమృతధారాప్రవాహమ్మునందు నెపుడు
నొక్కధేనువు దివి నున్న నుచిత మగునె
అమృతధారాప్రవాహమ్మునందు నెపుడు
జెక్కుధేనువు లప్పురిఁ బేరు నొందు.

క. ఈకరణి సకలవిభవ
శ్రీకర మయి తాఁ బ్రసిద్ధిఁ జెలఁగుచు మహిమన్
నాకపురితోడ నోఱయుచు
సాకేతపురమ్ము వెలయు జగము నుతింపన్.

వ. అట్టిమహాపట్టణంబున కధీశ్వరుం డెట్టివాఁ డనఁగ.

సీ. తనకీర్తికర్పూరతతిచేత వాసించెఁ
బటుతర బ్రహ్మాండభాండ మెల్లఁ
దనశౌర్యదీప్తిచే నినబింబ మనయంబుఁ
బగ లెల్ల మాఁగుడువడఁగఁ జేసెఁ
దనదానవిఖ్యాతి ననుదినంబును నర్థి
దారిద్ర్యములు వెళ్లఁ బాఱఁ దఱిమెఁ
దననీతిమహిమచే జనలోక మంతయుఁ
దగిలి సంతతమును బొగడఁ దనరె

తే. భళిర. కొనియాడఁ బాత్రమై పరఁగినట్టి
వైరినృపజాలమేఘసమీరణుండు

ఁ నకరాన్వయపాథోధివనజవైరి
నిశితకాక్షేయకకరుండు దశరథుండు.

సీ. పాలింపఁ డవినీతిపరుల మన్ననఁ జేసి
పాలించు సజ్జనప్రతతి నెపుడు
మనుపఁ డెన్నఁడు జోరులను గారవము చేసి
మనుచు నాశ్రితకోటి ఘనము గాఁగ
వెఱ పెఱుఁగఁడు వైరివీరులఁ బోడఁగన్న
వెఱచు బొం కేయెడ దొరలునో యని
తలఁకఁ డర్థివ్రాతములు మీఁజీ పైకొన్నఁ
దలఁకు ధర్మమ్మెందుఁ దప్పునో యని

తే. సరవిఁ బోషింపఁ డరిగణమట్ల యెపుడు
వెలయఁ బోషించు నిత్యమ్ము విప్రవరుల
భాస్కరాన్వయతేజోవిభాసితుండు
మానధుర్యుండు దశరథక్ష్మావరుండు.

సీ. కనఁ గోరఁ డొకనాఁడుఁ గన్నులఁ బరవధూ
లావణ్యసౌభాగ్యలక్షణములు
వినఁ గోరఁ డొకనాఁడు వీనుల కింపుగాఁ
గొలుచువారలమీఁదికొండెములను
చిత్తంబు వెడలించి జిహ్వాగ్రమునఁ గోరి
పలుకఁడు కాఠిన్యభాషణములు
తలఁపఁ డించుకయైన ధనకాంక్ష నేనాఁడు
బంధుమిత్త్రాశ్రితప్రతతిఁ జెఱుప

తే. సతతగాంభీర్యధైర్యభూషణపరుండు
వార్త కెక్కినరాజన్యవర్తనుండు

సకలభూపాలజనసభాసన్నుతుండు
ధర్మతాత్పర్యనిరతుండు దశరథుండు. 21

సీ. విరహాతిశయమున వృద్ధిఁ బొందఁగ లేక
విషధరుండును గోఱ విషముఁ బూనె
తాపంబు క్రొవ్వెంచి తరియింప నోపక
పలుమాఱుఁ గడగండ్లఁ బడియెఁ గరులు
కందర్పశరవృష్టి నంద నోపక ఘృష్టి
వనవాసమునఁ గ్రుస్సి వనరు సూపె
దీపించి వల పాఁప నోపక కూర్మంబు
కుక్షిలోపలఁ దలఁ గ్రుక్కికొనియె

తే. కుంభినీకాంత తమమీఁదికూర్మి విడిచి
ప్రకటరాజ్యమస్తకాభరణముకుట
చారుమాణిక్యదీపితచరణుఁ డైన
దశరథాధీశుభుజపీఠిఁ దగిలినంత. 22

క. ఆరాజురాజ్యమందలి
వారెల్లను నిరతధర్మవర్తను లగుచున్
భూరిశ్రీవిభవంబుల
దారిద్ర్యం బెఱుఁగ రెట్టితఱి నేనాఁడున్. 23

వ. ఇట్టిమహాధైర్యసంపన్నుండును మహైశ్వర్యధుర్యుండును నగుదశరథమహారాజు సకలసామంతరాజలోకపూజ్యమానుం డగుచుఁ బ్రాజ్యం బగురాజ్యంబు నేలుచు నొక్కనాఁడు.

సీ. సంతానలబ్ధికై చింతించి చింతించి
శిష్టవర్తనుఁ డౌవసిష్ఠుఁ జూచి
తనకోర్కి వినుపింప విని మునిసింహుండు
పలికె ఋశ్యశృంగు నెలమిఁ దేర

సకలభూపాలజనసభాసన్నుతుండు
ధర్మతాత్పర్యనిరతుండు దశరథుండు. 21

సీ. విరహాతిశయమున వృద్ధిఁ బొందఁగ లేక
విషధరుండును గోఱ విషముఁ బూనె
తాపంబు క్రొవ్వెంచి తరియింప నోపక
పలుమాఱుఁ గడగండ్లఁ బడియెఁ గరులు
కందర్పశరవృష్టి నంద నోపక ఘృష్టి
వనవాసమునఁ గ్రుస్సి వనరు సూపె
దీపించి వల పాఁప నోపక కూర్మంబు
కుక్షిలోపలఁ దలఁ గ్రుక్కికొనియె

తే. కుంభినీకాంత తమమీఁదికూర్మి విడిచి
ప్రకటరాజ్యమస్తకాభరణముకుట
చారుమాణిక్యదీపితచరణుఁ డైన
దశరథాధీశుభుజపీఠిఁ దగిలినంత. 22

క. ఆరాజురాజ్యమందలి
వా రెల్లను నిరతధర్మవర్తను లగుచున్
భూరిశ్రీవిభవంబుల
దారిద్ర్యం బెఱుఁగ రెట్టితఱి నేనాఁడున్. 23

వ. ఇట్టిమహాధైర్యసంపన్నుండును మహైశ్వర్యధుర్యుండును నగుదశరథమహారాజు సకలసామంతరాజలోకపూజ్యమానుం డగుచుఁ బ్రాజ్యం బగురాజ్యంబు నేలుచు నొక్కనాఁడు.

సీ. సంతానలబ్ధికై చింతించి చింతించి
శిష్టవర్తనుఁ డౌవసిష్ఠుఁ జూచి
తనకోర్కి వినుపింప విని మునిసింహుండు
వలికె ఋశ్యశృంగు నెలమిఁ దేర

తే. వనరు గలిగెను మనకు రావణునిఁ జంప
వినుఁడు మీ రెల్ల నామాట వేడ్క మీఱ
దశరథుం డనురాజు సంతాన కాంక్ష
నొనర జన్నంబు గావించుచున్నవాఁడు. ౬౨

క. ధరణీపతి యగుదశరథ
నరనాయకునింటఁ బుట్టి నరరూపమునన్
బెరిఁగెద నే నిఁక మీరును
సురకంటకుమీఁద లావు సూపుటకొఱకై. ౬౩

క. కొందఱు కపివంశంబునఁ
గొందఱు భల్లుకకులమున గురుబలయుతులై
యందఱు నన్నితెఱంగుల
బృందారకులార! పుట్టి పెరుఁగుఁడు భువిపై. ౬౪

వ. అని కృపాధురీణుం డైననారాయణుఁ డానతిచ్చిన విని వన
జాసనాదిదేవతానికరం బవ్వనజోదరునిపాదారవిందమ్ములకు
వందనమ్ము లాచరించి నిజనివాసమ్ములకుం జని రయ్యవస
రమ్మున. ౬౫

మ. ఇల సాకేతనృపాలశేఖరుఁడు దా హేలావిలాసంబుతో
ఫలకాంక్షన్ గ్రతువుం బొనర్చిన యెడన్ బంగారుపాత్రమ్ములో
పల దుగ్ధాన్నము చాలనించుకొని తాఁ బ్రత్యక్షమై నిల్చి ని
ర్మలతేజంబునఁ బావకుం డనియెఁ బ్రేమన్ మంజువాక్యంబులన్.

క. భూపాల! నీదుభార్యల
కీపాయస మారగింప నిమ్మా తనయుల్
శ్రీపతిపుత్త్రసమానులు
రూపసు లుదయింతు రమితరూపస్ఫూర్తిన్. ౬౬

వ. అని చెప్పి యప్పాయసపాత్రంబు చేతి కిచ్చిన. ౬౭

ఆ. పాయసమ్ము రెండుభాగముల్ గావించి
యగ్రసతుల కీయ నందులోన
సగము సగము దీసి మగుడ సుమిత్రకు
నొసఁగి రంత నామె మెసవెఁ బ్రీతి. 39

వ. అంతం గొన్నిదినంబులకుఁ గౌసల్యాకైకేయీసుమిత్రలు గర్భవతు లై యొప్పుచుండ. 40

సీ. ధవళాక్షు లనుమాట తథ్యంబు గావింపఁ
దెలు పెక్కె కన్నులు తేట లయ్యె
నీలకుంతల లని నెగడినయామాట
నిలుపంగ నెఱులపై నలుపు నూపె
గురుకుచ లనుమాట సరవి భాషింపంగఁ
దోర మై కుచముల నీరువట్టె*
మంజుభాషిణు లనుమాట దప్పక యుండ
మెలఁతలపలుకులు మృదువు లయ్యెఁ

తే. గామిను లటంట నిక్కమై కాంతలందుఁ
మీఱటి మే లై నరుచులపైఁ గోరి కయ్యె
సవతిపో రనఁ దమలోన సారె సారె
కోకిలింతలు జెట్టుచిట్టుములుఁ బుట్టె. 41

వ. మఱియును. 42

సీ. తనుమధ్య లనుమాటఁ దప్పింపఁ గాఁబోలుఁ
బొఱ లేక నడుములు పొదలఁ జొచ్చెఁ

శ్రీ. కం. వీరేశలింగముపంతులవారి ప్రతిలోని పాఠములు.

* మందయాన లనంగ మా నై నయుమ్మాట
నిక్కంబుగా మాంద్యమెక్కెనడల.

గుచములు బంగారుకుండలో యనుమాట
కల్లగా నగ్రముల్ నల్లనయ్యెఁ *
జంద్రాస్య లనుమాట సరవి మాన్పఁగఁ బోలుఁ
గళలవిలాసమ్ము పలుచ నయ్యె
సుందరు లనుమాట సందియమ్ముగఁ బోలు
గర్భభారమ్ములఁ గాంతి దప్పె
తే. ననుచుఁ గనుఁగొన్నవా రెల్ల నాడుచుండఁ
గట్టుచీరెల ప్రేకంబు పుట్టుచుండ
నాసతులఁ జూచి యందఱు నలరుచుండఁ
గాంతలకు నప్డు గర్భముల్ గానుపించె. 43

వ. ఇట్లు దుర్భరంబు లైనగర్భంబులు దాల్చినకౌసల్యాదికాంతాత్రయమ్మును జైత్రమాసమ్మున శుక్లపక్షమ్మున నవమీభానువాసరమ్మునఁ బునర్వసునక్షత్రంబునఁ గర్కటకలగ్నంబున శ్రీరామభరతలక్ష్మణశత్రుఘ్నులం గాంచినం దదనంతరంబున దశరథుండు యథోచితకర్తవ్యంబులు జరపి యప్పడిదినంబులు నరిష్టంబు లేక ప్రతిదినప్రవర్ధమాన మగుచున్న కుమారచతుష్టయంబునకుఁ గాలోచితంబు లగుచౌలోపనయనాదికృత్యంబులు గావించి వెండియు విద్యాప్రవీణు లగునట్లు లొనర్చి గజాశ్వరథారోహణంబులు నేర్పి ధనుర్వేదపారగులం గావించి పెంచుచున్నసమయమ్మున. 44

సీ. ఒకనాఁడు శుభగోష్ఠి నుర్వీశ్వరుఁడు మంత్రి
హితపురోహితులును నెలమిఁ జేరి
బంధువర్గము రాయబారులుఁ జారులుఁ
బరిచారకులు నెల్ల సరవిఁ జేరి

* ముకురకపోలలు ముగుద లనెడుమాట, కల్లగాఁ జెక్కులు వెల్ల నయ్యె.

గాయకులును భృత్యగణములు మిత్త్రులు
సతులును సుతులును జక్క నలరి
సరసులు జతురులుఁ బరిహాసకులుఁ గళా
వంతులుఁ గడు నొక్కవంకఁ జేరి
తే. కొలువఁ గొలు వున్నయెడ వచ్చి కుశికపుత్త్రుఁ
డర్థి దీవించి తా నచ్చినట్టి కార్య
మధిపునకుఁ జెప్ప మదిలోన నాత్రపడుచు
వినయ మొప్పార నిట్లని విన్నవించె. 45

క. రాముఁడు దనుజులతో సం
గ్రామము సేయంగఁ గలఁడె కందుగదా! నే
నే మిమ్ముఁ గొలిచి వచ్చెద
నో మునిరాజేంద్ర! యరుగు ముచితప్రౌఢిన్. 46

మ. అనినం గౌశికుఁ డాత్మ నవ్వి వినుమయ్యా! రాజ! నీచేతఁ గా
దనరాదైనను రాక్షసుల్ విపులగర్వాటోపబాహాబలుల్
ఘనుఁ డీరాముఁడుదక్క వారిఁ గెలువంగారాదు పిన్నంచు నీ
వనుమానింపక పంపు మింకఁ గ్రతురక్షార్థంబు భూనాయకా.

వ. అని ప్రియోక్తులు వలుకుచున్న విశ్వామిత్త్రునకు మిత్త్రకుల
పవిత్త్రుం డైన దశరథుండు మాఱాడ నోడి యప్పుడు. 48

క. మునినాథువెంట సుత్రా
ముని నలజడి వెట్టుచున్న మూర్ఖులపై రా
ముని సౌమిత్త్రిని వెస స
మ్మునితో నానందవార్ధి మునుఁగుచుఁ బనిచెన్. 49

మత్తకోకిలము.

వారిఁ దోడ్కొని కౌశికుం డట వచ్చునయ్యెడ ఘోరకాం
తారమధ్యమునందు నొక్కతె దైత్యకామిని భీకరా

కార మొప్పఁగ నట్టహాసవికాస మేర్పడ రాఁగ నా
క్రూరరాక్షసిఁ జూచి యమ్మునికుంజరుం డొగి రామునిన్.

క. తాటక వచ్చిన దదిగో
నాటగ నాఁడు దని మేల మాడక నీ వీ
పాటి పడ నేయు మని తన
చాటున భయపడెడిరామచంద్రున కనియెన్. 51

వ. ఇట్లు చెప్పిన యా మునిచంద్రునిపల్కు లాలించి రామచం
ద్రుండు తనయంతరంగమ్మున ని ట్లని వితర్కించె. 52

క. ఈయాఁడుదానిఁ జంపఁగ
నాయమ్మున కేమిగొప్ప నగ రే వీరుల్
ఛీ యని రోయుచు నమ్ముని
నాయకుభయ మెఱఁగి తనమనమ్మున నలుకన్. 53

క. వ్రేటు గొని రామచంద్రుఁడు
సూటిగ నొకదిట్టకోల సురలు నుతింపన్
ఘోటకసమవక్షస్థ్సలఁ
దాటక నత్యుగ్రలీల ధరపైఁ గూల్చెన్. 54

వ. ఇట్లు దాటకం గీటణంచినయంత నమ్మునీంద్రుండు మేటి
సంతోషమ్మున రామునిం గొనియాడుచు నశ్రమంబుగ
నిజాశ్రమంబున కేతెంచి రామసౌమిత్రులసాయంబున
జన్నంబు సేయుచున్నసమయంబున. 55

క. ఆకాశవీథి నెలకొని
రాకాసులు గురిసి రమితరక్తముఁ బలలం
బాకౌశికుయజ్ఞమ్ముపై
భీకరముగ మునిగణంబు భీతిం బొందన్. 56

ఉ. అంబరవీథి నిల్చి త్రిదశాంతకు లెంతయు నేచి రక్తమాం
సంబులు గాధినందనునిజన్నముపైఁ గురియంగ నంతలో
నంబరరత్నవంశకలశాంబుధిచంద్రుఁడు రామచంద్రుఁడు
గ్రంబుగఁ ద్రుంచెఁజండబలగర్వులఁదమ్ముఁడుఁదానునొక్కఁడై.

వ. ఇట్లు రామచంద్రుండు సాంద్రప్రతాపంబు మించ నిం
ద్రాదులఁ ద్రుంచిన నమ్మునిచంద్రుఁడు నిర్విఘ్నంబుగా
జన్నం బొనర్చి రామసౌమిత్రులం బూజించె నట్టిసమ
యమ్మున. 58

క. ధరణీసుత యగుసీతకుఁ
బరిణయ మొనరింప జనకపార్థివుఁ డిల భూ
వరసుతుల రం డని స్వయం
వర మొగిఁ జాటించె నెల్లవారలు వినఁగన్. 59

వ. ఇట్లు స్వయంవరమహోత్సవఘోషంబున సంతోషమ్ము నొంది
విశ్వామిత్రుండు రామసౌమిత్రుల మిథిలానగరంబునకుఁ
దోడ్కొని చనుచుండుమార్గంబున. 60

క. మునితాపసివెనువెంటను
వదలక చనుదెంచునట్టివడి రామునిశ్రీ
పదరజము సోఁకి చిత్రం
బొదవఁగఁ గనుపట్టె నెదుట నొకయుపల మటన్. 61

క. పద నై యొప్పిద మై కడుఁ
గదలుచు బంగారుప్రాఁదె కరఁగినరీతిన్
బొదలుచు లావణ్యస్థితి
సుదతిగఁ జూపట్టి నిలిచె సురుచిరలీలన్. 62

ఉ. ఆమునివల్లభుండు గొనియాడుచుఁ బాడుచు వేడ్కతోడ శ్రీ
రామునిఁ జూచి యిట్లనియె రామ! భవత్పదధూళిసోఁకియీ

భామిని రాయి మున్ను కులపావన చూడఁగఁ జిత్రమయ్యెనీ
నామమెఱుంగువారలకునమ్మఁగవచ్చునుభుక్తిముక్తులున్. ౩౪

వ. అని యక్కాంతారత్నంబు పూర్వవృత్తాంతం బంతయు నెంతయు సంతసమ్మున నమ్మనుజేంద్రనందనుల కెఱింగింపుచు మిథిలానగరంబునకుం జనియె నచ్చట.

సీ. ద్రవిడ కర్ణాటాంధ్ర యవన మహారాష్ట్ర
రాజకుమారులు తేజ మలరఁ
బాండ్య ఘూర్జర లాట బర్బర మళయాళ
భూపనందనులు విస్ఫూర్తి మీఱ
గౌళ కేరళ సింధు కాశ కోసల సాళ్వ
ధరణీశపుత్త్రులు సిరి వెలుంగ
మగధ మత్స్య కళింగ మాళవ నేపాళ
నృపతనూభవులు నెన్నికకు నెక్క

తే. మఱియు నుత్కల కోంకణ మద్ర పౌండ్ర
వత్స గాంధార సౌరాష్ట్ర వంగ చోళ
రాజ్యముల నొప్పుచున్న రాజసుతులు
వచ్చి రక్కామినీస్వయంవరమునకును. ౩౫

ఉ. కొందఱు పల్లకీల మఱికొందఱు తేరుల నందలంబులన్
గొందఱు కొంద ఱశ్వములఁ గొందఱు మత్తగజేంద్రసంఘము
న్గొందఱు స్వర్ణడోలికలఁ గోరిక నెక్కి నృపాలనందనుల్
సందడిఁ గాఁగ వచ్చిరి బుజంబు బుజంబును ద్రోపులాడఁగన్.

వ. అట్టిసమయంబున. ౩౬

చ. గురుభుజశక్తి గల్గుపదికోట్లజనంబులఁ బంప వారు నా
హరునిశరాసనంబుఁగొనియాడుచుఁ బాడుచుఁగొంచువచ్చిను

స్థిరముగ వేదిమధ్యమునఁ జేర్చిన దానికి ధూపదీపముల్
విరులును గంధ మక్షతలు వేడుక నిచ్చిరి చూడనొప్పఁగన్.

వ. అట్టిసమయంబునఁ జనకభూపాలుండు రాజకుమారులం
గనుంగొని యిట్లనియె. 69

ఉ. కొంకక సావధానమతిఁ గూర్చి వినుం డిదె మత్కుమారికై
యుంకువ సేసినాఁడ వివిధోజ్జ్వల మైనధనంబుఁ గాన నీ
శంకరుచాప మెక్కిడిన సత్త్వఘనుం డగువాని కిత్తు నీ
పంకజనేత్ర సీత నరపాలకులార. నిజంబు సెప్పితిన్. 70

ఆ. అనుచుఁ బలుకుచున్నయవనీశతిలకుని
వాక్యములకు నుబ్బి వసుమతీశ
సుతులు దాము తామె మతిలోనఁ జెలఁగుచు
దగ్గఱంగఁ బోయి ధనువుఁ జూచి. 71

క. విల్లా యిది కొండా యని
తల్లడపడి సంశయంబు తలకొన మదిలో
బల్లిదు లగునృపనందను
లెల్లరు దాదవుల నుండి రెంతయు భీతిన్. 72

క. కొందఱు దగ్గఱ నోడిరి
కొందఱు సాహసము చేసి కోదండముతో
నందంద పెనఁగి పాఱిరి
సందుల గొందులను దూఱి సత్త్వము లేమిన్. 73

సీ. గాలిఁ దూలినరీతిగా నెత్తఁ జాలక
తముఁ దామె సిగ్గునఁ దలను వంచి
కౌఁగిలించిన లోను గాక వెగ్గల మైన
భీతిచే మిక్కిలి బీరుపోయి

కరముల నందంద షొరలించి చూచినఁ
గదలక యున్నఁ జీకాకునొంది
పాషాణ మున్నట్టిపగిది మార్దవ మేమి
కాన రాకుండినఁ గళవళించి

తే. రాజసూనులు కొందఱు తేజ ముడిగి
జగతి రాజుల మోసపుచ్చంగఁ దలఁచి
జనకుఁ డీమాయఁ గావించెఁ జాలు ననుచుఁ
దలఁగి పోయిరి దవ్వుగా ధనువు విడిచి.

సీ. ఇది పర్వతాకార మీవిల్లు కను విచ్చి
తేఱి చూడఁగ రాదు దేవతలకు
నటుగాక మును శేషకటకునిధను వంట
హరుఁడె కావలెఁ గాక హరియుఁ గాక
తక్కినవారికిఁ దరమె యీకోదండ
మెత్తంగఁ దగుచేవ యెట్లు గలుగు
దీని దగ్గఱ నేల దీని కోడఁగ నేల
పరులచే నవ్వులు పడఁగనేల

తే. గుఱుతు సేసియుఁ దమలావుకొలఁదిఁ దామె
తెలియవలెఁ గాక యూరక తివురనేల
యొరుల సొమ్ములు తమ కేల దొరకు ననుచుఁ
దలఁగి పోయిరి రాజనందనులు గనుచు.

వ. అంత విశ్వామిత్రమునీంద్రుండు రామచంద్రునిముఖావలో
కనంబుఁ జేసిన.

చ. కదలకుమీ ధరాతలమ కాశ్యపిఁ బట్టు ఫణీంద్ర భూవిషా
స్పదులను బట్టు కూర్మమ రసాతలభోగిఢులీకులీశులన్

వదలక పట్టు ఘృష్టి ధరణీఫణికచ్ఛపపోత్రివర్గముల్
బోదవుచుఁ బట్టుఁడీ కరులు భూవరుఁ డీశునిచాపమెక్కిడున్.

క. ఉర్వీనందనకై రా
మోర్వీపతి యెత్తు నిప్పు డుగ్రునిచాపం
బుర్విం బట్టుఁడు దిగ్దం
త్యుర్వీధరకిటిఫణీంద్రు లూఁతఁగఁ గడిమిన్. 78

వ. అనుచు లక్ష్మణుండు దెలుపుచున్నసమయంబున. 79

మ. ఇనవంశోద్భవుఁడైన రాఘవుడు భూమీశాత్మ*జుల్ వేడ్కతోఁ, దను వీక్షింప మునీశ్వరుం డలరఁ గోదండంబుచే
నందిచి, వ్వన మోపెట్టి గుణంబు పట్టి పటుబాహాశక్తితోఁ
దీసినన్, దునిఁగెన్ జాపము భూరిఘోషమున వార్ధుల్
మ్రోయుచుండంబునన్. 80

తే. ధనువు దునిమినంత ధరణీశసూనులు
శిరములెల్ల వంచి సిగ్గు పడిరి
సీత మేను వెంచె శ్రీరామచంద్రునిఁ
బొఁగడె నపుడు జనకభూవిభుండు. 81

వ. ఇట్లు శ్రీరామచంద్రునిసత్త్వసంపదకు మెచ్చి సంతోషించి జనకమహారాజు వివాహంబు సేయువాఁడై రమ్మని దశరథేశ్వరునిపేరిట శుభలేఖలు వ్రాయించి పంచిన దశరథమహారాజు నా శుభలేఖలం జదివించి సంతోషంబున నానందబాష్పంబులు గ్రమ్ముదేర మంత్రిప్రవరుండగు సుమంత్రునింబిలుపించి సుమంత్రా! యిపుడు మన మందలమును బయలుదేటి మిథిలాపట్టణంబునకుం బోయి యట జనకమహారాజునింట మన రామలక్ష్మణభరతశత్రుఘ్నులకు వివాహమహోత్సవము జరుప

* 'జవ్రాతముల్' అని పాఠాంతరము.

వలయుఁ గావున వసిష్ఠాదిద్విజవర్యులను గౌసల్యాదికాంతా జనమ్మును నరుంధతి మొదలుగాఁగల భూసురభార్యలను మఱి యు సకలబంధుజనంబును రావించి బంగరుటరదంబుల నిడికొని దోడ్కొని రమ్మనియంపిన నతండును మహాప్రసాదం బని తత్‌క్షణమ యంతఃపురంబునకుం బోయి కౌసల్యా కైకసుమిత్ర మొదలగురాజకాంతలను వసిష్ఠాదిద్విజవరిష్ఠు లను నరుంధతి మొదలుగాఁ గలముత్తైదువలను మిగిలినసకల బంధుజనమ్మును రావించి యుక్తప్రకారమ్ముగాఁ గనకరథమ్ము లపై నిడికొని దశరథమహారాజుకడకుం గొనివచ్చినయంత దశరథుండు పుత్రద్వయసహితమ్ముగరథమారోహించి సమస్త సేనాసమన్వితుం డగుచు వాద్యఘోషంబులు దశదిశలు నిండ నడచుచున్నసమయమ్మున నంతకుముందు జనకభూ వల్లభుండు దశరథమహీపాలు నెదుర్కొని తోడితెచ్చి యడుగులు గడిగి యర్ఘ్యపాద్యాదివిధుల విధ్యుక్తంబుగాఁ బూజించి మానితంబుగఁ గానుకలొసంగి సకలసంప త్సంపూర్ణ మయిననివేశముం గల్పించి యందుఁ బెండ్లి వారిని విడియించె నంత నక్కడఁ గనకవికారమైనపీఠమ్ముపైఁ గూర్చున్నసమయమ్మున దేవా! శుభముహూర్తం బాసన్న మగుచున్నది రమ్మని వసిష్ఠుండు సనుదేర నాతఁడు సని రామ లక్ష్మణభరతశత్రుఘ్నులకు మంగళస్నానమ్ముఁ జేయించి నిర్మలాంబరాభరణంబు లొసంగి వేర్వేఱ నొక్కముహూ ర్తమ్మునఁ దనకూఁతు సీతను శ్రీరామచంద్రునకును, దన తమ్ముఁడు కుశధ్వజునికూఁతు లగుమాండవ్యూర్మిళాశ్రుత కీర్తులను భరతలక్ష్మణశత్రుఘ్నులకును నిచ్చి వివాహముం జేసి తనప్రియతనయల కొక్కొకతెకు నూఱేసి భద్రగజ

మ్ములను వేయేసితురంగంబులను బదివేలు దాసీజనమ్మును లక్షధేనువులును నరణంబు లిచ్చి దశరథాదిరాజలోకమ్ము నకు బహుమానమ్ముగా నవరత్నఖచితభూషణమ్ములును జీని చీనాంబరమ్ములును నొసంగి సుగంధద్రవ్యమ్ముల నర్చించి పూజించి యంపె నంత దశరథమహారాజు మరలి యయో ధ్యాపట్టణంబునకు వచ్చుచుండఁగా మధ్యేమార్గంబున. 82

ఆ. పరశురాముఁ డడ్డుపడి వచ్చి మీనామ
మెవ్వ రనిన మొలకనవ్వుతోడ
నేను దశరథుండ నితఁడు నాపుత్త్రుండు
రాముఁ డండ్రు పేరు భీమబలుఁడు. 83

వ. అని వినిపించినఁ గ్రోధావేశవశంవదుం డై యప్పు డప్ప రశురాముండు రాముం గనుంగొని యిట్లనియె. 84

క. రాముఁడు నేనై యుండఁగ
నామీఁద నొకండు గలిగెనా మఱి యౌఁ గా
కేమాయె రణ మొనర్పఁగ
రామా రారమ్మటంచు రహిఁ బిలిచెఁ దగన్. 85

వ. పిలిచినతోడనే రామచంద్రుం డతని కిట్లనియె. 86

ఆ. బ్రాహ్మణుండ వందుఁ బరమపవిత్త్రుండ
వదియుఁగాక భార్గవాన్వయుండ
వై ననిన్నుఁ దొడరి యాహవస్థలమున
జగడ మాడ నాకుఁ దగునె చెపుమ. 87

వ. అనిన విని పరశురాముం డిట్లనియె. 88

ఉ. శస్త్రముఁ దాల్చినం దగునె సన్నుతికెక్కిన బ్రాహ్మణుండనః
శాస్త్రము గాదు నాకెదిరి సంగరభూమిని నిల్చినంతనే

శాస్త్రముఖంబులన్నృపులఁజక్కఁగఁజేయుదుఁగాననిప్పుడున్
శస్త్రముశాస్త్రముంగలవుసాహసవృత్తినిరమ్ముపోరఁగన్. ౭౯

వ. అనిన రామచంద్రుం డిట్లనియె. ౮౦

మ. విను మావంటినృపాలురైనఁ గలనన్ వీరత్వముంజూపఁగా
ననయాఁగాకమహానుభావుఁడవు నిన్నాలంబులో మీఱఁగా
నెనయన్ ధర్మువె మాకుఁ జూడమఱినీవేమన్ననీమాటకుం
గనలన్ మంచిదికాదు మాకెపుడుదోర్గర్వంబుమీపట్టునన్.

వ. అనిన విని యెంతయు సంతోషించి భార్గవరాముం డారఘు
రామునితో ని ట్లనియె.

ఆ. శివునిచివ్రకువిల్లు శీఘ్రంబె యానాఁడు
విఱిచినాఁడ ననుచు విఱ్ఱవీఁగ
నలదు నేఁడు నాకు వశ మైనయీచాప
మెక్కు పెట్టి తివియు మింతెచాలు.

ఉ. రాముఁడు గీముఁ డంచును ధరాజను లెల్ల నుతింప దిట్టవై
భీమునిచాపమున్ విఱిచి ప్రేలెద వందుల కేమిగాని యీ
శ్రీమహిళేశుకార్ముకముఁ జేకొని యెక్కిడు దేని నేఁడు నీ
తో మఱి పోరు సల్పి పడఁ ద్రోతు రణస్థలి నీశరీరమున్. ౮౪

చ. అని తనచేతివిల్లు నృపులందఱుఁ జూడఁగ నందియీయ నా
ధనువును గూడి తేజముఁ బ్రతాపము రామునిఁ జెందె నంతనే
జనపరుఁ డాశరాసనముఁ జక్కఁగ నెక్కిడి వాఁడిబాణ మం
దుననిడి యేదిలక్ష్యమనఁ ద్రోవలుసూపినఁ ద్రుంచె గ్రక్కునన్.

వ. ఇట్లు మహాప్రతాపంబునఁ దాపలు ద్రుంచి యనర్గళప్రతాప
మ్మున భార్గవరాముదోర్గర్వంబు నిర్గర్వంబు గావించి జయ
మ్ముఁ గైకొన్నకుమారునిం గౌఁగిలించుకొని దశరథుండు

కుమారచతుష్టయమ్ముతో నయోధ్యానగరంబుఁ బ్రవేశించి
సుఖోన్నతి రాజ్యంబు నేలుచున్నసమయంబున. 22

శా. పారావారగభీరికిన్ ద్యుతిలసత్పద్మారికిన్ నిత్యవి
స్ఫారోదారవిహారికిన్ సుజనరక్షాదక్షదక్షారికిన్
సారాచారవిచారికిన్ మదరిపుక్ష్మాపాలసంహారికిన్
వీరా సాటి నృపాలకుల్ దశరథోర్వీనాథజంభారికిన్. 23

వ. అని కొనియాడఁ దగిననృపాలశేఖరుండు ధర్మమార్గంబు
నొక్కింతయేనిఁ దప్పకుండ రాజ్యంబు సేయుచుండె ననుట
విని నారదుని వాల్మీకిమహామునీశ్వరుం డటమీఁదికథా
విధానం బెట్టిదని యడుగుటయు. 24

క. జలజాక్ష ! భక్తవత్సల !
జలజాసనవినుతపాదజలజాత ! సుధా
జలరాశిభవ్యమందిర !
జలజాకరచారుహంస ! జానకినాథా ! 25

గద్యము. ఇది శ్రీగౌరీశ్వరవరప్రసాదలబ్ధగురుజంగమార్చన
వినోద సూరిజనవినుతకవితాచమత్కార తుకూరి కేసన
సెట్టితనయ మొల్లనామధేయవిరచితంబైన శ్రీరామా
యణమహాకావ్యంబునందు బాలకాండము సర్వము నేకా
శ్వాసము.

అయోధ్యాకాండము.

క. కందర్పరూప. ఖండిత
కందర్పవిరోధిచాప! కరుణాద్వీపా:
వందితశుభనామా. ముని
సందోహస్తుత్యభూమ. జానకిరామా.

వ. శ్రీనారదమునీశ్వరుండు వాల్మీకిమహాముని కెఱింగించిన తెలుంగు వినిపించెద నాకర్ణింపుము. 2

సీ. తనసుమంత్రాదిప్రధానులతోఁ గూడి
సుఖగోష్ఠి నుండఁగ నఖిలజనులఁ
జక్కఁగా రావించి సమ్మదంబున వంశ
గురువుతో దశరథధరణినాథుఁ
డనియె నీభూభార మంతయు నొక్కట
నేలితిఁ జాలదె యేకహేళి
నటుగాక పగతుర నవలీల గెల్చితి
నిల్పితి ధర్మము నిష్ఠతోడ

తే. నింత చాలదె యాశకు నెంత కెంత
రామచంద్రుని ధరణికి రాజు గాఁగ
మీరు సూడంగఁ బట్టంబు భూరిమహిమఁ
గట్టవలయును మంచిలగ్నమునఁ జెలఁగి. 3

తే. అనుచు గురునకుఁ దెల్పి తా నతనిసమ్మ
తమున సౌభాగ్యమంగళద్రవ్యసమితిఁ
గూర్చుఁ డనుచును మంత్రులకును నెఱుంగఁ
జెప్పి శృంగార మీపురిఁ జేయుఁ డనియె. 4

వ. అట్టిసమయంబున. 5

తే. పగలు ప్రాగ్భాగమున నుండి గగనవీథిఁ
బరమదిక్కున కేఁగఁగా శ్రమము దోఁచి
చెమట పట్టిన స్నానంబుఁ జేయ నరుగు
కరణి నపరాబ్ధిలో దివాకరుఁడు గ్రుంకె. 6

క. మేలిమి సంధ్యారాగము
వ్రాలినచీఁకటియుఁ గలిసి వరుణునివంకన్
నీలముఁ గెంపును సతికిన
పోలికఁ జూపట్టె నట నభోమణి తలఁగన్. 7

క. తారక కల్పద్రుమమునఁ
గోరకములు పుట్టినట్లు గురుతరకాంతిన్
దారకములు తల సూపెన్
జోరానీకమ్ము మిగుల స్రుక్కుచు నుండన్. 8

ఆ. కారుమొగులరీతిఁ గాటుకచందాన
నీటిభాతి నింద్రనీలమహిమ
మాషరాశిపోల్కి మఱి మఱి యపు డంధ
కార మవని యెల్లఁ గలయఁ బర్వె. 9

వ. అట్టిసమయంబున. 10

చ. తలవరులన్ నిజాధిపుల దర్పకునేర్పునఁ గన్నుఁ బ్రామి య
త్తలఁ దమపిన్నపాపల నుదారత నేర్పడ నిద్రపుచ్చి ని
ర్మలకరకంకణావళులు రట్టుగ దా మటు మ్రోఁగనీక వి
చ్చలవిడిగాఁ జరించి రొగి జారలతాంగులు మధ్యరాత్రులన్.

చ. సురతము లేక యున్నరనుజోటిపుగండుడికించుకాంతయున్
సరస మెఱుంగుచంద్రముఖి సావడిదంటయుబేరకత్తెయున్

బరపురుషాభిలాషమును బాయనిభామిని పోరుకట్టునన్
బరఁగినభామలాది యుపభర్తలఁ గూడి చరించి రత్తఱిన్.

ఉ. భానుసహస్రసత్కిరణపంక్తుల నుష్ణవమైనయాబృహ
ద్భానునిఁబెట్టఁ బెల్లుడకఁబట్టసుధాంబుధిమీఁదిమీఁగడల్
పూని సమీరుచేఁ దెరల పూర్వదిశం గనుపట్టె దానిపై
ఫేన మనంగ నొప్పె శశిబింబము తూరుపుఁ గొండపైఁదగన్.

చ. కుముదములుంజకోరములుఁ గోమలసస్యముఁజంద్రకాంతము
రమణఁజెలంగ వెన్నెల తిరంబుగఁ జేసెజగంబులుబ్బఁగాఁ బ్రల్
గమలములున్ వియోగులధికంబుగఁ జోరులుఁజక్రవాకముల్
రమణఁ గలంగ వెన్నెలతిరంబుగఁగాచెజగంబులుబ్బఁగాన్.

ఉ. నారదులైరి సన్మునులు నాకమహీజములయ్యె భూజముల్
శారదలైరి భామినులు శంకరశైలము లయ్యె గోత్రముల్
పారద మయ్యె నీరధులు పన్నగనాయకులయ్యె నాగముల్
వారిదవర్గ మెల్ల సితవర్ణము లయ్యెను బండువెన్నెలన్.

చ. కొడుకుదయించె నంచలరి కోరిసుధాంబుధిమున్నుమట్టియ
ప్పుడుజగమెల్లఁగప్పెననఁ బూర్ణతనొందెనుసాంద్రచంద్రికల్
పుడమికిఁ బాలవెల్లిగతిఁ బొల్పెసలారఁగఁజంద్రుఁడొప్పె న
య్యుడుపతిమేనిమచ్చయును నొప్పెఁబయోనిధిపద్మనాభుఁడై.

వ. అట్టిసమయంబున.

ఉ. కోరి చకోరదంపతులు గుంపులుగుంపులు గూడి రంతులన్
చేరిన చంద్రికారసముఁ జేర్చిమార్చి నిపొట్టనిండఁగాఁ
బారణసేసి పెన్నయలఁబ్రాకుచుఁజంచుపుటంబు లెత్తుచున్
జేరము వారుచుండె మదిఁ బ్రేమ జనింప వధూటికోటికిన్.

ఉ. వెన్నెలతీఁగలన్ గొనలు వేడుకముక్కులఁ ద్రుంచి తెచ్చి దా
రొక్కన్నప్రియాంగనాతతికిఁ గూరిమి నోరికి నిచ్చి కేళికిన్

సన్నపుఁగంఠనాళముల సన్నలు సేసి సుఖించె నింపుగన్
దిన్ననిచంద్రకాంతమణితిన్నెలమీఁదఁ జకోరదంపతుల్. 19

తే. పాకశాసని సేవంతిబంతి దివికి
నెగుర వైచినకైవడి నేమి సెప్పఁ
బాండువర్ణంబుతోఁ బూర్వభాగమందు
సొంపు మీఱంగ వేగురుఁజుక్క వొడిచె. 20

వ. అట్టిసమయంబున. 21

క. రవి యుదయించెను జనుఁడీ
దివియలు నక్షత్రసమితి తిమిరము శశియున్
బవ లేమిటి కనురీతిని
గువలయమున గూళ్ళఁ గోళ్ళు గూయ మొదలిడెన్. 22

చ. వదలక పద్మరాగమణి వట్రువ గ్రాలఁగఁ బట్టి నేర్పు పెం
పొదవఁగఁ దూర్పుకొండపయికొప్పుగఁ దెచ్చి జగద్గురుండు దాఁ
ద్రిదశవరేణ్యుకట్టెదురఁ దేఁకువ నిల్పినదర్పణంబు నా
నుదయము నొందె భానుఁడు సముజ్జ్వలకోకనదప్రదీప్తులన్. 23

వ. ఆరాత్రి రాజశేఖరునిచిత్తంబు వచ్చునట్లుగా మెలంగి యా
తఁడు దన్ను మెచ్చు టెఱింగి కైక యిట్లనియె. 24

ఆ. వసుమతీశ! నాకు వర మిచ్చి తప్పుట
తగవు గాదు మీకుఁ దలఁపులోన
మఱచినారదేమొ మన్నించి తొల్లింటి
యీవు లీయవలయు నీక్షణంబ. 25

క. జననాథ. నాకుమారుని
వినుఁడీ పట్టంబు గట్టి వేవేగను రా
ముని మునిఁగా ననుపుఁడు మఱి
వనమునఁ బదునాలు గేండ్లు వర్తింపంగన్. 26

వ. అని ప్రార్థించిన విని పార్థివేంద్రుండు డిల్లపడి తల్లడిల్లుచు
నుల్లంబు గలంగి మునుం గిడి యచ్చేడియ పలికినపలుకు
లకు మాఱాడ నోడి మిన్నక యున్నసమయంబున సుమం
త్రుం డేతెంచి స్వామీ! రామచంద్రునిఁ బట్టంబు గట్టు
సుముహూర్తం బాసన్నం బయ్యెఁ గావున మిమ్ము నచ్చ
టికి విచ్చేయ నవధరింపుం డని వసిష్ఠభగవానుండు విన్న
వించు మని పంపె నని చెప్పిన విని కైక యిట్లనియె. 28

మ. అనిలోఁ మున్ను నృపాలుచిత్తమున కేనాహ్లాదముం గూర్చి నా
తనయుం బట్టము గట్టి రాఘవునిఁ బద్నాల్గేండ్లు కాంతారమం
దును వర్తిల్లఁగఁ బంపఁ గోన్నవరముల్ ద్రోయంగ రాదెంతయు
న్వనసీమన్ మునివృత్తినుండు మనుఁడీ శైలంబయా రామునిన్.

క. అని పలుకు కైకపలుకులు
విని వేగము మరలి వచ్చి విన్నదనంబున్
దనుక వసిష్ఠునితోడన్
వినుపించె సుమంత్రుఁ డట్టివిధ మేర్పడఁగన్. 29

వ. అనిన విని వసిష్ఠాదిప్రముఖులును సుమంత్రాదిప్రధానజనం
బులును సైన్యంబును బరివారంబులు విన్ననై యున్నానాసన్న
యెఱింగి రామచంద్రుండు రాజచిహ్నంబులు త్యజించి
జటావిభూతివల్కలంబులు దాల్చి ధనుర్ధరుండై యున్నంత
లక్ష్మణుండును భూపుత్రికయును దోడం జనుదేరఁ దల్లులకు
నమస్కరించి వసిష్ఠానుమతంబున నాశీర్వచనంబులు గైకొని
యాస్థానంబు వెలువడి యరణ్యంబున కరుగుచున్నప్పుడు పుర
జను లందఱును బురపురం బొక్కుచు దశరథమహారాజును
దూషించుచుఁ గైకను నిందించుచు మూఁకలై శోకించుచుండ
నది యంతయు విని దశరథుండు పురోహితామాత్యబంధు

పర్గంబులతోఁ శ్రీరామచంద్రుం డేఁగినత్రోవం జన్నంత నా
రాముఁడు దూరంబునకుఁ జనియె దశరథుండును మరలి వచ్చి
పుత్త్రశోకంబున నాకపురంబునకుఁ జనియెఁ దదనంతరంబ.

ఆ. చనుచు రాఘవుండు స్వర్ణదియొడ్డున
గుహునిఁ గాంచి యతనిఁ గుస్తరించి
తడయ కోడఁ బెట్టి దాఁటింపు మనవుడు
నట్ల చేయఁ దలఁచి యాత్మలోన. ౩౨

చ. కుడిగొని రాము పాదములుసోఁకినధూళివహించి రాయి యే
ర్పడ నాక కాంత య య్యెనఁట పన్నగ నీతని పాద రేణు వి
య్యెడ వడి నోడసోఁక నిది యేమగునోయనిసంశయాత్ముఁడై
కడిగెగుహుండురామపదకంజయుగంబుభయమ్ము పెంపునన్.

వ. ఇట్లు శ్రీరామచంద్రుని శ్రీపాదంబుల నీటఁ గడిగి యోడపై
నెక్కించి యమ్మువ్వుర నవ్వలికి దాఁటించిన నాక్షణంబ. ౩౩

ఉ. రాజకులావతంసుఁ డగురాముఁడు తమ్ముఁడుఁ దాను నాభర
ద్వాజమహామునీంద్రుపద వారిజముల్ గని మ్రొక్కనాతఁ డం
భోజహితాన్వయాబ్ధిపరిపూర్ణసుధాకరుఁ డైనరామునిం
బూజ లొనర్చి కందఫలమూలములన్ బరితృప్తుఁ జేసినన్.

వ. సంతసించుచు నారాత్రి యచ్చట నివసించి మఱునటిదిన
మరోదయమ్మున. ౩౪

ఆ. ముదముతోడఁ దమ్ము మునిభరద్వాజుండు
భక్తి ననుప రామభద్రుఁ డపుడు
చనియె భ్రాతృదారసహితుఁ డై సన్ముని
కూటమునకుఁ జిత్రకూటమునకు. ౩౫

మ. ఘనుఁడా రాముఁ డుచిత్రకూటమున వేడ్కం జేరియున్నంతలో

నన దంతావళివాజిరత్నరథనానాయోధసంఘంబుతో
డ నమాత్యద్విజబంధువర్గములతోడం గూడి వాద్యంబులక
జను దెంచెఁ భరతుండు రాముకడకుఁ సద్భక్తియేపారఁగన్.

సీ. చనుదెంచి రామునిచరణంబులకు మ్రొక్కి
కైకేయి చేసినకపటమునకు
నగరంబు విడిచి యీవగిది ఘోరారణ్య
మున కిట్లు రా నేల మునులపగిది
నడి గాక మనతండ్రి యత్యంత మైనట్టి
పుత్త్రశోకంబునఁ బొక్కి పొక్కి
త్రిదశాలయమ్మున దేవేంద్రుఁ గనఁ బోయె
నని చెప్ప విని రాముఁ డంతలోన

తే. భరతలక్ష్మణశత్రుఘ్నధరణిసుతలఁ
గూడి దుఃఖించి దుఃఖించి కొంతవడికి
నాప్తవర్గంబుచే మాని నంతమీఁద
భరతుఁ డిట్లనె శ్రీరామభద్రుతోడ. 38

తే. రాజు లేకున్నచో మఱి రాష్ట్రమందుఁ
గార్య మెట్లౌను మీ రెఱుంగనిది గలదె
నేఁటిసమయానఁ బట్టంబు నిలుపుకొనఁగఁ
ఒరిగి విచ్చేయుఁ డనుడు నాభరతుతోడ. 39

వ. శ్రీరామచంద్రుం డిట్లనియె. 40

చ. జనకుఁడు సేసినట్టిమితిఁ జక్కఁగఁ దీర్చి కడంక నేను వ
చ్చినగుఱిదాఁకభూతలముఁ జేకొని రాజ్యముఁ జేయుమాటగా
దనకు మటన్న నొల్ల నన నాతనికిం దనపాదుకాయుగం
బొనరఁగ నిచ్చి పొమ్మనుచు నుర్వికిరాజుగఁ బంచె సొంపుగన్.

వ. ఇట్లు భరతుని భరతాగ్రజుం డనునయించి మరలించి నాక
లోకకవాటం బగుచిత్రకూటంబు కదలి సౌమిత్రిభూపుత్రు
లం గూడి పోవునెడ నటవీమధ్యంబున విరాధుం డను
దైత్యాధముం డపరాధంబుచేసి దిగ్గన డగ్గఱి జగతీతనూభవ
నెత్తుకొని గగనమార్గంబున కెగిరిపోవునెడ వాఁడిబాణం
బున వాలికంఠంబును ద్రుంచి గారుడాస్త్రంబున మరల
నొయ్యన జనకనందనం డించి భయంబు వాపి ప్రియంబు
నూపి యెయ్యనొయ్యన నయ్యెడ నున్నయత్రిమహాముని
యాశ్రమంబునకుం జని ఘనంబుగ నాఘనుండు సేయు
పూజలం గైకొని రామచంద్రుం డచ్చటిమునీంద్రులకు
దైత్యులవలనిభయంబు లేకుండ నభయం బిచ్చి మన్ననం
గొన్నిదినంబు లాయామునులయాశ్రమంబుల నిలుచుచు
వార లనుప శరభాదిమృగోత్కరశరణ్యం బగునరణ్యంబుఁ
జొచ్చిపోయె నని చెప్పిన విని నారదుని వాల్మీకిమునీంద్రుం
డటుమీఁదికథావిధానం బెట్టి దని యడుగుటయు. 42

క. జలజాక్ష! భక్తవత్సల!
జలజాసనవినుతపాదజలజాత! సుధా
జలరాశిభవ్యమందిర
జలజాకరచారుహంస! జానకినాథా!. 43

గద్యము. ఇది శ్రీగౌరీశ్వరవరప్రసాదలబ్ధగురుజంగమార్చన
వినోద సూరిజనవినుతకవితాచమత్కారాతుకూరి కేసన
సెట్టితనయ మొల్లనామధేయవిరచితం బైనశ్రీరామాయణ
మహాకావ్యంబునం దయోధ్యాకాండము సర్వము నేకా
శ్వాసము.

ఆరణ్యకాండము.

క. మునిదత్తధనుర్వేదా!
మునినాథప్రియసతీసుపూజితపాదా!
జనకార్చిత గుణధామా!
సనకాది స్తవ్యనామ! జానకిరామా!. 1

వ. శ్రీనారదమునీశ్వరుండు వాల్మీకి కెఱింగించిన తెఱంగు విని
పించెద. 2

చ. ఇతనికిఁ బాదచారితన మేటికి వచ్చెనొ పట్టభద్రుఁ డీ
సతి నవరూపరేఖలను జక్కని దయ్యును నిట్టిదుర్దశల్
ప్రతివసియించు టెట్లొ రతిరాజసమానుల వీరి నేల యీ
గతిఁబడఁ ద్రోచె బ్రహ్మయని కాంతురు చెంచెతలమ్మహాత్ములన్.

సీ. నడువనేరని కొమ్మ యడుగులు పొక్కలై
శర్కరస్థలముల శ్రమముఁ జెందె
వీచినచేతుల వ్రేళ్లు నెత్తురు గ్రమ్మి
పొటమర్లు కెంపులపోల్కి నమరె
వడిగాలి సుడివడి వాడిన లేఁదీఁగ
భావంబునను మేని చేవ తఱిగెఁ
బూర్ణచంద్రుని కాంతి పున్నమ వేకువఁ
గనుపట్టుగతి మోము కళల విడిచె
తే. ధవుని నడుగడుగునకుఁ గైదండఁ గొనుచు
నొగడుడప్పిని నిట్టూర్పు లెగసి చిగురుఁ
బెదవు లెండఁగ నీడకు నుడల గొనుచు
మనసులోఁ జేవ యారఁతగఁ జనెడు వేళ. 4

వ. ఇట్లా సీతయు రాముండును సత్యబుషింబోనిసౌమిత్రియుఁ గతిపయప్రయాణంబులఁ బంచవటికిం జని సంతోషభరి తాంతరంగులై. 5

క. అచ్చటఁ గొన్నిదినంబులు
ముచ్చటపడి యుండఁదలఁచి మునిముఖ్యులచే
మచ్చికఁ దమ్ముఁడుఁ దానును
గ్రచ్చఱ నొకపర్ణశాలఁ గావించి తగన్. 6

ఆ. అందు రామచంద్రుఁ డనుజన్ముఁడును దాను
గొన్ని వాసరంబు లున్నవేళ
వికృతవేషధారి వేవేగ నటఁ జుప్ప
నాక యనెడిదైత్యనారి యొర్తు. 7

వ. రాముని గని ప్రేమాభిరామం బగుమనంబునఁ దన్నుఁ గామించి రమ్మనిన రామచంద్రుండు సౌమిత్రినిం జూప నతఁడు మున్న మాయన్న నభిలషించుటం జేసి నాకు దోషంబు గాన నీ వారామునికడకు మరలఁ జను మన్న నది యట్ల చేసిన రామచంద్రుండును దిరుగ లక్ష్మణుం జూపినఁ గోపించి యారాక్షసి మనుజేంద్రసూనుల దండింపం దలంచిన నెఱింగి భరతానుజుండు దానినాసికాకర్ణంబులు గోసివైచిన నది నెత్తురు జొత్తిల్లఁ బసిపాపయుంబోలి యేడ్చుచు ఖరదూష ణాదిసోదరులకుం జెప్పిన వారు గనలి రాక్షణంబున. 8

క. పదునాల్గువేలదైత్యులు
మదమున సోదరులు గొల్వ మండుచు శూరా
స్పద మగురథనికరముతోఁ
గదనంబున రాముకడకు ఖరుఁ డేతెంచెన్. 9

ఆ. ఖరుఁడు వచ్చినట్టికలకలం బాలించి
రాఘవుండు తనదురమణిరొయ్యద్దఁ
దొలఁగ కుండ ననుజుఁ దోడుగాఁ గాఁ బుంచి
ఔదర కంతఁ గలని కెదిరి నిలిచె.

శా. ఆవేళన్ ఖరుఁ డుగ్రవృత్తి లయకాలాభీలఘోరాకృతుల్
దైవారన్ గజవాజిసంఘములతో దైత్యాళితో భూరిరో
షావిర్భూతమనస్కుఁడై నడిచె గర్వారంభసంరంభుఁడై
దేవవ్రాతము భీతిఁ బొంది కలఁగన్ దేజంబు సొంపారఁగన్.

వ. ఇట్లు ఖరుండు సనుదెంచి భయంకరంబుగా రణంబు సేయు సమయంబున. 2

ఉ. అప్పుడు రామచంద్రుఁడు భయంకరరౌద్రరసంబుకన్నులన్
నిప్పులు రాల్చుచున్ నెరయనిర్జరులార్వ విచిత్రశస్త్రముల్
కుప్పలు గాఁగ నేయుచును గుంజరవాజిరథావళుల్ ధరన్
దప్పక కూల్చుచున్ రుధిరధారలఁ దేల్చె సురారిసంఘమున్.

వ. అట్టిసమయంబున.

క. కరితురగస్యందనములుఁ
బరివారము దెగినపిదపఁ బటురోషమునన్
గరకరపడుచును నెదిరిన
ఖరకరవంశజుఁడు ద్రుంచె ఖరునిశిరంబున్.

వ. త్రుంచినం గని తీండ్రంబుగా.

క. ఘోషించి రామచంద్రుని
దూషించుచు వచ్చినట్టిదూషణుమీఁదన్
రోషించి సురలు కడు సం
తోషింపఁగ వానికరముఁ ద్రుంచెఁ గడంకన్.

ఆ. త్రిశిరుఁ డంతఁ గనలి దివ్యాస్త్రసంపద
రాముమీఁదఁ జూపి రణ మొనర్చె
మూఁడుశిరము లతఁడు మొదలించి యట వాని
మూఁడుతలలఁ ద్రుంచె మొగ్గరమున. 18

వ. ఇట్లు ఖరాదిరాక్షసుల శిక్షించి జయంబు గొని ధను వెక్కుడించి మరలి పర్ణశాల కేతెంచి తమ్ముఁడును దానును సమ్మదంబునం గలిసి యున్నసమయంబున. 19

చ. చలమున నంత శూర్పణఖ సయ్యన లంకకు నేఁగి రావణుం
గొలువునఁ గాంచి మ్రొక్కి తనకున్ నృపసూనులు సేసినట్టి చేఁ
తలు వినుపించి వారు తమతండ్రియనుజ్ఞను వచ్చి కానలోఁ
పలఁ దిరుగాడుచందములుఁ బన్నుగ నేర్పడఁ జెప్పి పిమ్మటన్.

కం. ఆరాముభార్యవిభ్రమ
మే రాజతనూజలందు నెఱుఁగము విని మున్
ధారుణిలోపలఁ గామిను
లారమణికి సాటిఁ బోల రభినుతిఁ జేయన్. 21

సీ. కన్నులు గలువలో కాముబాణంబులో
తెలివిగా నింతికిఁ దెలియ రాదు
పలుకులు కిన్నెరపలుకులో చిలుకల
పలుకులో నాతి కేర్పఱుపరాదు
అమృతాంశుబింబమో యద్దమో నెమ్మోము
తెంపుతోఁ జెలికి భావింప రాదు
కుచములు బంగారుకుండలో చక్రవా
కమ్ములో చెలి కెఱుంగంగ రాదు

తే. కురులు నీలంబులో తేఁటిగుంపు లోకొ
పిఱుఁదు పులినంబొ మన్మథు పెండ్లియరుఁగొ

శ్రీ ర స్తు.

రామాయణము

ఆతుకూరి. మొల్లచే విరచితము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1917.

All Rights Reserved.

వెల అణాలు. 8.